నవతెలంగాణ
నవ్య తెలుగు దినపత్రిక
1
మెదక్
శుక్రవారం | 13 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఎస్సీ,ఎస్టీల కాంగ్రెస్ హామీలపై అసెంబ్లీలో చర్చించాలి

-మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావుకు డీబీఎఫ్ వినతి



నవతెలంగాణ- గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ఎన్నికల హామీల అమలు చేయాలని అసెంబ్లీలో చర్చించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు దళిత బహుజన ఫ్రంట్ విన్న వించినది. సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీ రాములుతో కలిసి డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్‌లు గురువారం తన నివాసంలో హరీశ్‌రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ అభయ హస్తం రూ.12 లక్షల ఆర్థిక సాయం, ఎస్సీ ల రిజర్వేషన్ లను 18 శాతం పెంచుతామని, ఎస్సీ కార్పొరేషన్ ను మాల,మాదిగ ,ఉపకులాల కార్పొరేషన్‌లుగా విభజిస్తామనె హామీ పట్టించుకొవడం లేదన్నారు. గతంలోని పెండింగ్ సబ్సిడీలను విడుదల చేయడం లేదని తెలిపారు.దళితుల సంక్షేమం,అభివృద్ధి రక్షణలు సమగ్ర అభివృద్ధి పై అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచాలని కొరగా మాజీ మంత్రి హరీశ్‌రావు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

విమానాల విన్యాసాలను తిలకించిన విద్యార్థులు

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరుగుతున్న విమాన విన్యాసాలను గురువారం విద్యార్థులు ప్రత్యక్షంగా తిలకించారు ఉపాధ్యాయులు విమానాల విన్యాసాల గురించి అక్కడున్నే ఎయిర్ మార్షల్ పైలెట్స్ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదువుకొని ప్రతి ఒక్కరూ పైలెట్ కావాలంటూ గోల్ ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులున్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు.



నవతెలంగాణ-సంగారెడ్డి

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కార్యాలయం ముందు గత ఆరు రోజుల నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు సీఐటీయూ తరఫున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని, వేతనాల పెంచుతామని గత సమ్మె సందర్భంగా అప్పటి కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం నెలలు గడుస్తున్నా ఎందుకు వేతనాలు పెంచడం లేదని, రెగ్యులర్ చేయడం లేదని ప్రశ్నించారు. వెంటనే వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిపార్మెంట్లో తక్కువ వేతనంతో 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వీరికి గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం హామీలు ఇస్తూ కాలయాపన చేస్తుంది తప్ప పరిష్కారం చేయడం లేదని, వెంటనే ఉద్యోగులందరికీ రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మరెల్లి దత్తు, ప్రధాన కార్యదర్శి అనిల్ చారి, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

విద్యార్థినిలు చదువుతూ అన్ని రంగాల్లో రాణించాలి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత



నవతెలంగాణ-గజ్వేల్

మహిళలపై హత్యాచారాలు, దాడులు గృహహింస రోజురోజుకు పెరుగుతున్నాయని, దేశం నలుమూలల రోజుకు పదుల సంఖ్యల హత్యాచారాలు జరుగుతున్నా నిరోధించడంలో పాలకులు విఫలమయ్యారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సెమినార్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మహిళల హక్కులను హరించి వేస్తుందని మనుధర్మ శాస్త్రం దేశంలో అమలు జరిపి మహిళలను వంటింటికి పరిమితం చేయాలని, మహిళలను తక్కువ చూసే విధంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సామాజిక, భౌతిక దాడులు దౌర్జన్యాలతో రోజురోజుకు మహిళలు జీవించే హక్కు ప్రమాదంలో పడిపోతుందని వ్యక్తం చేశారు. నేడు యువత పెడదారిలో నడుస్తూ సమాజం పట్ల సరైన అవగాహన లేక సమాజంలో వస్తున్న పరిస్థితి అర్థం చేసుకోలేక చెడుదారులు పడుతున్నారని అన్నారు. వీటికి మూలం కారణాలు అయినా ఫోన్ వాడకం, వాడకంతో పాటు విచ్చలవిడిగా లభిస్తున్న డ్రగ్స్, మద్యం అన్నారు. వీటిని తల్లిదండ్రులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం నియంత్రించాలని పెడదారులు పట్టకుండా కాపాడాలని డిమాండ్ చేశారు. మంచి ఉన్నత చదువు చదువుకొని అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హింసను అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులు నియంత్రించాలని, మహిళలపై దాడులు జరిగినప్పుడు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఈ సెమినార్లో ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద జిల్లా కమిటీ సభ్యులు సందబోయిన రాణి పాల్గొన్నారు.

పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఈఎస్ఐ,పీఎఫ్, బోనస్, కనీస సౌకర్యాలు ప్రతి కార్మికుడికి కల్పించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్



నవతెలంగాణ-కొండాపూర్

పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్ చేశారు.

సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభలను జయప్రదం చేసేందుకుగాను కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో గురువారం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని ఆయన కోరారు. మండలంలో ప్రజానీకానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని, స్థానికులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను తీసుకువచ్చి కనీస సౌకర్యాలైన ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్ లాంటివి కల్పించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వెదజల్లే కాలుష్య జలాల వలన చెరువులు, కుంటలు చెడిపోయి పంటలు పండకుండా రైతాంగానికి నష్టం కలిగిస్తున్న పరిశ్రమలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా, కార్మిక హక్కులను కాలరాస్తున్న యాజమాన్యంపై రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కే.రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, అమృతమ్మ, రామచంద్రయ్య, మానేయ్య, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

16 వరకు ధరణి సేవలు అందుబాటులో ఉండవు

ఆర్డీవో రామిరెడ్డి

నవతెలంగాణ-జహీరాబాద్

ధరణి సేవలు ఈ నెల 16వ తేది వరకు అందుబాటులో ఉండవని ఆర్డీవో రామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అప్ గ్రేట్ చేస్తున్నందున సేవా కార్యక్రమాల్లో అంతరాయం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

- పంచాయితీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలి
- జీఓ నెం. 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి
- కేటగిరీల వారీగా వేతనాలను పెంచాలి
- కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలి
- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామని గోపాల స్వామి డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం సీఐటీయూ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామని గోపాల స్వామి డిమాండ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించి తక్షణమే గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులతో చర్చలు జరపాలని లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన-పోరాటాలతో పాటుగా డిశంబర్ 20 తరువాత ఏ రోజునుండైన నిరవధిక సమ్మెకు సిద్ధమౌతామన్నారు. రాష్ట్రంలో 12,790 గ్రామ పంచాయితీల్లో సుమారు 60వేల మంది గ్రామ పంచాయితీ ఉద్యోగులు, కార్మికులు పని చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ప్రజలకు సేవలందిస్తున్నారు. 2018 ఏడాదిలో వేతనాలు పెంచుతూనే పంచాయతీ కార్మికుల మెడకు ఉరితాళ్ళను బిగిస్తూ మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని ప్రవేశపెట్టింది. మరణించిన కార్మికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించడం లేదు. 2011లో 36,500 మందిని, అవసరాలు పెరగడంతో సుమారుగా 13,500 మందిని అదనంగా నియమించారు. అధనంగా నియమించిన కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయకుండా వేతనాలు తక్కువ చెల్లిస్తున్నారు. 2023లో రాష్ట్రంలో 52 వేల మంది సిబ్బంది ఉన్నారని చెప్పి రూ.5లక్షల ఇన్సూరెన్స్ ప్రవేశపెట్టింది. కానీ ప్రభుత్వం 36,500 మందికే గ్రాంట్ ఇస్తున్నది. ప్రస్తుతం పనిచేసే వారందరినీ ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని వేతనాలు చెల్లించక పోవడం సరైనది కాదు. బకాయి వేతనాల సమస్య తీవ్రంగా ఉన్నది. కావున ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. డిసెంబర్17న ఛలో హైదరాబాద్ కార్యక్రమన్ని గ్రామ ఉద్యోగ, కార్మికులు అందరూ కలిసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీహెచ్ రవి కుమార్, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొమురయ్య, తునికి మహేష్ , జిల్లా నాయకులు కనకయ్య, పాల్గొన్నారు.

అప్పులు, ఉద్దెర తెచ్చి వార్డెన్‌లు హాస్టల్స్ నడుపుతున్నారు

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు
- సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన హరీశ్ రావు





నవతెలంగాణ-సిద్దిపేట

నేను ఉన్న హాస్టల్‌కు రూ.9.50 లక్షల మెస్ ఛార్జీలు ఫైనాన్స్ డిపార్ట్మెంట్‌లో పెండింగ్‌లో ఉన్నాయని, వార్డెన్‌లు అప్పులు తెచ్చి, ఉద్దెర తెచ్చి హాస్టల్స్ నడుపుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని సమీకృత బాలుర వసతి గృహంను ఆకస్మికంగా హరీష్ రావు సందర్శించారు. హాస్టల్‌లో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. హాస్టల్‌లో మెను పాటిస్తున్నారా, సరైన భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెల్సుకున్నారు. విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెస్‌ఛార్జీలు రాక అప్పులతో హాస్టల్స్ నడుపుతున్నామని హరీష్ రావు అడిగిన ప్రశ్నలకు హాస్టల్ వార్డెన్స్ సమాధానం ఇచ్చారు. మెస్ ఛార్జీలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ట్యూటర్స్ వేతనాలు రాక 6 నెలలు అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి అన్నం పెట్టె వాళ్లకు దండం పెడుతున్న, రేపు అన్నం పెట్టె ముందు రేవంత్ రెడ్డికి విద్యార్థుల మెస్ ఛార్జీలు రాక కడుపు నిండా అన్నం తింటలేరు అని జర చెప్పండ్రి అని, నేను ఈ రోజు సందర్శించిన ఈ హాస్టల్‌లో మెస్ ఛార్జీలు రాక 6 నెలలు అవుతుందన్నారు. ఎస్సి హాస్టల్స్‌ను గ్రీన్ ఛానల్‌లో పెట్టామని సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గొప్పలు చెప్పారని, మెస్‌ఛార్జీలు చెల్లింపులు లేకుంటే ఎలా నాణ్యమైన భోజనం ఉంటుందన్నారు. విద్యార్థులకు ఈ విద్యాసంవత్సరం టవల్స్ రాలేదు, షు ఇవ్వలేదన్నారు. ఏం ఉద్దరించావని విజయోత్సవాలు చేసావ్ అని ప్రశ్నించారు. 8 నెలల నుంచి ఔట్ సోర్సింగ్, కామటి, వాచ్ మెన్‌లకి జీతాలు లేవన్నారు. మెస్ ఛార్జీలు, ఉద్యోగులకి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సి, ఎస్టీ, బిసిలు అంటే ఎందుకు ఇంత చిన్న చూపు.. విద్యార్థుల ఉసురు తలుగుతుందన్నారు. వేలాది మంది గురకుల విద్యార్థులు ఆగం అయ్యారని, 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు.

ఆశా వర్కర్స్ లేప్రోసి పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు
- డీఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ ముందు ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్స్ లేప్రోసి పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలనీ సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి లోని డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జి. సాయిలు మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గత 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కనీస వేతనం లేదని పనులు మాత్రం సర్వేల పేరుతో అనేక రకంగా శ్రమ చేస్తున్న వేతనాలు పెంచడం లేదన్నారు. గత రెండు సంవత్సరాల లెప్రసీ పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించకుండానే మళ్లీ సర్వే చేయాలన్న సరైంది కాదని పెండింగ్ డబ్బులు చెల్లిస్తేనే సర్వే చేస్తామని లేకుంటే సర్వే నిర్వహించమని తెలిపారు. లెప్రసీ ఆర్ఐ సర్వేలు చేయమంటున్నారు తప్ప వేతనాలు సర్వే సంబంధించిన మెటీరియల్ ఇవ్వడంలేదని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. ఆశ వర్కర్స్ కు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్స్ వేతనాలపై చర్చించాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని లేనట్టయితే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. పెండింగ్ డబ్బులు చెల్లించే వరకు సర్వేలు చేయమని డిఎంహెచ్ఓ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు వరలక్ష్మి, నాయకులు ప్రశాంతి, గంగా, వీరమని, శశికళ, లక్ష్మి హైమావతి, లావణ్య, శిరీష, శశిరేఖ, లక్ష్మీనరసింహ, ప్రసన్న యాదమ్మ రాణి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.....

ఈర్యా నాయక్ బేడీల ఘటన పై వేటు

జైలర్ సంజీవరెడ్డి సస్పెండ్

బాధ్యులందరి పై కఠిన చర్యలు

ఐజీ సత్యనారాయణ



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రైతు ఈర్యా నాయక్‌కు సంకెళ్లు వేసిన ఘటనపై సర్కార్ సీరియస్ అయ్యింది. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకున్నది. సంగారెడ్డి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ సంజీవ రెడ్డిని సస్పెండ్ చేసింది. ఈ మేరకు గురువారం రాత్రి జైళ్ల శాఖ డీజి సౌమ్య మిశ్రా ఆదేశాలు జారీ చేశారు. ఈర్యా నాయక్‌కు బేడీలు వేసిన ఘటనపై విచారణ ముగిసింది. వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల ఎస్పీలతో కలిసి జైలు సిబ్బందిని ఐజీ సత్యనారాయణ విచారించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ సంగారెడ్డి సెంట్రల్ జైలు సిబ్బంది తప్పిదం వల్లనే రైతుకు బేడీలు వేశారన్నారు. జైలు అధికారులు వికారాబాద్ పోలీస్‌లకు సమాచారం ఇవ్వలేదన్నారు. నేరుగా సైబారాబాద్ పోలీస్‌లకు సమాచారం ఇచ్చారని నిర్ధారించారు. ఈర్యా నాయక్‌ను కూడా లగచర్ల కేసులో నిందితుడుగా పేర్కొనలేదు. బాలానగర్లోని ఓ కేసులో నిందితుడిగా పేర్కొన్నట్లు గుర్తించారు. ఉద్దేశ పూర్వకంగా చేశారా..? లేక పొరపాటున చేశారా..? అనే కోణంలో దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు. ఎ 2 సురేష్ జైల్లో నుంచి ఎవరితో ఫోన్ మాట్లాడారు. .. ఈర్యా నాయక్కు గుండె పోటు అని చెబితే బెయిల్ వస్తుందని సురేష్ చెప్పారా...? సురేష్ ఫోన్‌లో ఎవరితో మాట్లాడింది అనేది ఆరా తీస్తున్నామన్నారు. ఈ కేసులో నిర్లక్ష్యం చేరిన అందరికీ కఠిన చర్యలు తప్పవు అన్నారు.

రైల్వే ఉద్యోగుల సంఘం ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ విజయం

జోనల్ కార్యదర్శి డాక్టర్ శంకర్ రావు ,



నవతెలంగాణ-జహీరాబాద్

రైల్వే ఉద్యోగుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ విజయం సాధించింది. డివిజనల్ కార్యదర్శి పి రవీందర్ నాయకత్వంలో మజ్దూర్ యూనియన్ ఘన విజయం సాధించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వికారాబాద్ బ్రాంచ్ చైర్మన్ మాధవ కృష్ణ ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.

గీతం పూర్వ విద్యార్థికి అరుదైన గౌరవం

- ప్రపంచ సదస్సులో వక్తగా, న్యాయనిర్ణేతగా పాల్గొనే అరుదైన అవకాశం
- గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కారం



నవతెలంగాణ - పటాన్‌చెరు

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెజాన్ రోబోటిక్స్ లో సిస్టమ్స్ డెవలప్ మెంట్ ఇంజనీర్-2గా పనిచేస్తున్న అనూజ్ సురావ్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈనెల 6 నుంచి 12వ తేదీ వరకు అమెరికా, కేంబ్రిడ్జ్ లోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ పరిశోధనా సదస్సు (గ్లోబల్ రీసెర్చ్ కాన్ఫరెన్స్-2024)లో వక్తగా, న్యాయనిర్ణేతగా పాల్గొనడంతో పాటు 'గ్లోబల్ ఐకాన్ అవార్డు'తో సత్కారం పొందారు.బెంగళూరుకు చెందిన గ్లోబల్ ఎకనామిక్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హరికృష్ణ మారం నేతృత్వంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో రోబోటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ రంగాలకు అనూజ్ చేసిన సేవలను గుర్తిస్తూ 'గ్లోబల్ ఐకాన్ అవార్డు'తో సత్కరించారు. అమెరికా అంకుర సంస్థల నిపుణుడు, వక్త, మార్గదర్శి, వ్యవస్థాపకుడు బారన్ అలెక్ స్టెరన్ చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అందుకోవడం విశేషం. 'అడాప్టివ్ ఇంటర్ ఫేస్ తో ఏడబ్ల్యుఎస్ క్లౌడ్, కృత్రిమ మేధ ఆధారిత ఆటోమేటెడ్ రోబోటిక్ సిస్టమ్‌'పై అనూజ్ సంచలనాత్మక పరిశోధనా పత్రం సమర్పించారు. అంతేగాక తన పరిశోధనాంశాలను అక్కడ ప్రదర్శించడమే గాక, వినూత్న పరిశోధనా పత్రాల ఎంపికలో న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరించారు. అత్యాధునిక కృత్రిమ మేధస్సు, అడాప్టివ్ ఇంటర్ ఫేస్ ల ఏకీకరణను ప్రస్ఫుటించేలా అనూజ్ అధునాతన రోబోటిక్ సిస్టమ్ లను చూసేందుకు సదస్సుకు హాజరైన వారికి వీలుకల్పించారు.సంకల్ప్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా సామాజిక సేవ, అనాథలను ఆదుకోవడమే గాక, గీతం విద్యార్థిగా ప్రఖ్యాత ఐటీసీ సంస్థ నుంచి పర్యావరణ పరిరక్షణకు గాను నేషనల్ గ్రీన్ లీడర్ అవార్డును అనూజ్ అందుకున్నారు. ఆ తరువాత న్యూయార్క్ విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ఎంఎస్ చేసి, అమెరికాలోనే స్థిరపడ్డారు.ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గుర్తింపు తెచ్చుకున్న అనూజ్ గీతంలోని ఉన్నత విద్య, విలువల నాణ్యతకు నిదర్శనంగా నిలిచారనడంలో అతిశయోక్తి లేదు.



వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతు అధోగతి పాలు

రైతును నట్టేట ముంచిన వంకాయ సాగు

నవతెలంగాణ-ములుగు

పంట దిగుబడి బాగా వచ్చి తన కుటుంబానికి ఆర్థిక తోడ్పాటునందిస్తుందనుకున్న వంకాయ సాగు రైతును, నట్టేట ముంచింది అంటు మొక్క విధానంలో పెంచిన మొక్కలను తెచ్చి పంటనుసాగు చేసిన రైతు కుటుంబానికి ఆర్తనాదాలే దిక్కయ్యాయి. ఉన్న అరెకరంలో సాగుచేసిన వంకాయసాగుకు రూ.లక్ష వరకు పెట్టబడి కాగా ఆరు నెలల రైతు కష్టం వృధాప్రయాసే అయిన సంఘటన మండలంలోని క్షీరసాగర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ఆదాసు సురేందర్ ఇటీవలే తనకు ఉన్న అరెకరం వ్యవసాయ భూమిలో మండల కేంద్రమైన ములుగులోని కోటిరెడ్డి నర్సరీ నుంచి అంటు నాటు విధానంతో పెంచిన 800 వంకాయ మొక్కలను తెచ్చి పొలంలో నాటారు. దిగుబడి వస్తుందని ఆశించి రైతు అప్పుగా తెచ్చిన సుమారు రూ.లక్ష పెట్టబడిని పెట్టాడు. అయితే పంటవేసి ఆరు నెలల కాలం గడుస్తున్న వంకాయ మొక్కలు ఏపుగా ఆరడుగులు పెరగడమే కానీ పంటకు పూత తప్పా, కాత లేదు. దీంతో రైతు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయాడు. ఆయన ఓ ప్రయివేట్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ కుటుంబానికి ఆర్థికంగా నిలిచేవాడు. తన తండ్రి నర్సయ్య ఆరోగ్య స్థితిని చూసి తోడుగా ఉంటానని పరిశ్రమలో ఉద్యోగుమానేసి వ్యవసాయం పై దృష్టి సారించాడు. ఇక ఈ వంకాయ సాగు ఆ రైతును ముంచింది. ప్రయివేట్ పరిశ్రమ నుంచి తనకు వచ్చే ఆదాయం కూడా పోయిందని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేసాడు. తెచ్చిన మొక్కల్లో వంకాయసాగుతో వచ్చిన నష్టానికి నర్సరీ నిర్వాహకుని తప్పిదమో కానీ విత్తనాల పొరపాటో మమ్మల్ని అప్పుల పాలు చేసిందని సురేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని కన్నీరు మున్నీరయ్యారు.



శ్రీ చైతన్య విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలి

- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్



నవతెలంగాణ-సంగారెడ్డి

శ్రీ చైతన్య విద్యాసంస్థల దోపిడిని అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎంఈఓ విద్య సాగర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలో కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడి అరికట్టాలన్నారు. .బలవంతంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజులను వసూలు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యను వ్యాపారంగా మారుస్తూ పేద విద్యార్థులను విద్యకు దూరం చేయాలని ఆలోచనలు శ్రీ చైతన్య విద్యాసంస్థ ఉందని అన్నారు. విద్య హక్కు చట్ట ప్రకారం ఉచితంగా విద్యను అందించాలన్నారు. వెంటనే ఈ విద్యాసంస్థపైన విచారణ చేపట్టి పేద విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించే విధంగా చూడాలన్నారు. అధిక ఫీజుల నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సాయి, శివ, పాల్గొన్నారు.

ఎల్ఓసీని అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



నవతెలంగాణ-జహీరాబాద్

ఆపదలో ఉన్న వారికి ఆదుకోవడమే తమ లక్ష్యం ఎమ్మెల్యే మాణికరావు అన్నారు. గురువారం ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోహీర్ మండలం నగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల లలిత కి అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 1,50 లక్షల నిధులను మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు అందజేసిన నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బడంపెట్ కమిటీ మెంబర్ చంద్రశేఖర్ , రోగి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ శుభకార్యంలో పాల్గొన్న పీజీఐడీసీ మాజీ చైర్మెన్



నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేయడమే తమ లక్ష్యం. పిజిఐడిసి మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. గురువారం జహీరాబాద్ పట్టణం లోని ఫ్రెండ్స్ ఫంక్షన్ హాల్‌లో జరా సంఘం మండల్ తుమ్మనపల్లి గ్రామానికి చెందిన సోహెల్ సోదరీమణి వివాహ వేడుకలో పాల్గొని నూతన వరునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జరాసంగం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతరావు పటేల్ , నాయకులు ఖిజార్ ఖాన్, నవాజ్ రెడ్డి ,శ్రీకాంత్, రాజేందర్ ,బీజీ సందీప్ తదితరులు పాల్గొన్నారు .

పోటీ పరీక్షల్లో రెండో స్థానంలో మిర్జాపూర్ (బి) విద్యార్థి



నవతెలంగాణ-న్యాల్ కల్

మిర్జాపూర్ (బి) ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల గణిత టాలెంట్ టెస్ట్ పరీక్షలో జిల్లాస్థాయిలో రెండో స్థానంలో మిర్జాపూర్ (బి) పదవ తరగతి విద్యార్థి సాదియా నౌసిన్ నిలిచింది .సంగారెడ్డిలో సైన్స్ సెంటర్ గణిత పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు హెచ్ఎం రాజ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. మిర్జాపూర్ (బి) టెన్త్ విద్యార్థి సాదియా నౌసిన్ టాలెంట్ టెస్టులో పోటీలో రెండో స్థానంలో ఎంపిక కావడం పట్ల తోటి విద్యార్థులు, బంధువులు, ఉపాధ్యాయులు అభినందించారు . ఇట్టి విద్యార్థికి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం.రాజ్ కుమార్ పేర్కొన్నారు. హెచ్ఎం మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షల్లోలలు రాణించాలని అన్నారు చదువుతోపాటు పోటీ పరీక్షలు విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు

సీఎం కప్ విజేతలకు బహుమతులు ప్రధానం



నవతెలంగాణ-జోగిపేట

ప్రజాపాలన విజ యోత్సవాలను పురస్కరిం చుకొని సీఎం కప్ మునిసి పల్ స్థాయి క్రీడా పోటీల లో గెలుపొందిన విజేతలకు గురువారం జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతిలు బహుమతులను అందజేశారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో ముగింపు సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు కేటగిరిల వారీగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, యోగ, ఇండోర్ గేమ్సలలో పాల్గొన్న దాదాపు 200 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వైస్ చైర్మన్ ప్రవీణ్, కౌన్సిలర్ దుర్గేష్, చందర్ నాయక్, కో ఆప్షన్ మెంబెర్ ఫైజల్, నాయకులు లక్ష్మణ్ సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్ పి.ఈ.టీ.లు వి. బి. శ్రీనివాస్, రామకృష్ణ, యాద య్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అయూబ్ పాశ కుమారిడి వలిమా

- పాల్గొన్న ప్రముఖులు



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రముఖ జర్నలిస్ట్ అయూ బ్‌పాషా కుమారుడి వలిమా విందు అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని రాయల్ కోర్ట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జర్నలిస్ట్ మహ్మద్ అయ్యుబ్ పాషా కుమారుని వలిమా వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం, సామాజిక సేవకులు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ఖీజర్ యాఫై, జర్నలిస్ట్ సంఘాల నాయకులు సయ్యద్ మహబూబ్ అలీ, హైమద్, సిద్దన్న పాటిల్, మహమ్మద్ మినహాజ్, విష్ణువర్ధన్‌లు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖులకు అయుబ్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ వలిమా వేడుకల్లో, జర్నలిస్టులు సిద్దన్న పాటిల్,రాచన్న,తుల్జారాం,శేక్ అయ్యుబ్(అడ్వకేట్), ఎజాజ్ పాషా, ఎం.డి.అయ్యుబ్, చెంగల్ జైపాల్, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.


వివాహ వేడుకలో పాల్గొన్న నాయకులు



నవతెలంగాణ-మనూర్

మనూర్ మాజీ జెడ్పీ టీసీ కుమారుని వివాహం గురువారం బీదర్‌లో జరి గింది. ఈ వేడుకలకు జి ల్లా ప్రణాళిక మాజీ సభ్యులు నగేష్ శెట్కార్, మాజీ సర్పంచులు దిగంబర్ రెడ్డి, బ్రహ్మా నంద రెడ్డి, విట్టల్ రావ్ పాటిల్, నాగ పటేల్, మాణిక్ రావ్ పాటిల్. యువజన కాంగ్రెస్ నాయకులు సిద్దార్థ్ రెడ్డి. విష్ణు వర్ధన్ రెడ్డి అశోక్ రెడ్డింలతో పాటు నాగల్‌గిద్దా మనూర్ మండలాల పలువురు వివిధ పార్టీ లకు చెందిన నాయకయులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు



నవతెలంగాణ-సదాశివపేట : సదాశివపేట వాసి రాగం పెద్ద అంజయ్య, సునీత దంపతుల నూతన గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు పాల్గొన్నారు. వారి వెంట అరూర్ అంజన్న, కర్చర్ల హరీష్ కుమార్, తాలెల్మ రాము, శ్రీహరి, సురేష్, బామిని రవి, సుభాష్, ఉషా కిరణ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

- మహాసభల గోడ పత్రిక విడుదల
- సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

జనవరి 25 నుంచి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగునున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) సదాశివపేట ఏరియా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ కోరారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం గోడ పత్రికను సదాశివపేట సీపీఐ(ఎం) కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ(ఎం) జాతీయ గుర్తింపు కలిగి నిరంతరం పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్టజీవుల హక్కుల కోసం సీపీఐ(ఎం) పోరాడుతున్నదన్నా రు. ప్రజాస్వామ్యం, లౌకిక విధానం సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. దేశంలో పేద ప్రజలకు విద్య, వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి, ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ అదానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుందని ఆరోన పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతుంది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వ రంగ పరిశ్రమ రక్షణ కోసం సీపీఐ(ఎం) పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సదాశివపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న పార్టీ సీపీఐ(ఎం) అన్నారు. సింగూరు జలాలు ఈ మండలానికి సాగుకు త్రాగుకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించిందన్నారు. జనవరి 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో జరుగు తున్నాయని అన్నారు. ఈ మహసభలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోని సదాశివ పేట సిపిఎం పార్టీ ఏరియా కమిటీ సభ్యులు అనిల్, భూష ణం, ఏ సబ్, ఎండి ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని కాంటలను లాక్కెళ్ళిన మార్కెట్ అధికారులు



నవతెలంగాణ-వట్‌పల్లి

అనుమతులు లేని కాంటలను మార్కెట్ అధికారులు గురువారం లాక్కెళ్లి కార్యాలయానికి తరలించారు.పత్తి రైతులను దగా చేస్తూ, అందిన కాడికి గుంజుకుని మార్కెట్ ఆదాయానికి గండి కొడుతూ, విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతూ రైతుల పాలిట శాపంగా మారి అక్రమ దందకు తెరలేపిన వ్యాపారస్తుల ఆటలను కట్టడి చేసేందుకు వ్యవసాయ మార్కెట్ అధికారులు కొనుగోలుదారుల దుకాణాలపై దాడులు చేసి తూకం కాంటలను వ్యవసాయ మార్కెట్‌కు తరలించారు గురువారం వట్‌పల్లి ఏఎంసి ఇన్చార్జి సునీల్ ఆధ్వర్యంలో అక్రమ వ్యాపార స్తుల దుకాణా దారులపై దాడులు నిర్వహిం చారు. నెలరోజుల నుంచి అనుమతులు తీసుకొని వ్యాపా రాలను మార్కెట్ పరిధిలోనే కొనుగోలు చేపట్టాలని మార్కెట్ కమిటీ పాలకవర్గ తీర్మానం మేరకు వ్యాపా రస్తులకు నోటీసులు ఇచ్చినా వ్యక్తిగతంగా తెలియప రచినప్పటికీ రాజకీయ పలుకుబడితో మార్కెట్లోనికి రాకుండా బయటనే కొనుగోలు చేయడంతో మార్కెట్ ఆదాయం పూర్తిగా పడిపోయిందని అధికారులు తెలి పారు. మార్కెట్‌కు ఆదాయం సమకూరాలంటే మార్కెట్ పరిధిలోనే పత్తి కొనుగోలు చేపట్టాలని, పత్తి కొనుగోలు చేపట్టాలంటే మార్కెట్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవా లని హెచ్చరించినప్పటికీ హెచ్చరికలను భేకాతారు చేశారని తెలిపారు. హెచ్చ రికలను బేఖాతర్ చేస్తూ కొనుగోలు చేస్తుండడం వల్లనే కాంటాలను మార్కెట్‌కు తరలించారు. ఎంతటి వారైనా ఎవరైనా మార్కెట్ నిబంధనలకు లోబడే వ్యాపారాలు నిర్వహించాలి తప్ప ఇష్ట రాజ్యాంగ విచ్చలవిడిగా పత్తి కొనుగోలు చేస్తామంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోక తప్పదని సునీల్ హెచ్చ రించారు తూకం కాంటాలో మోసము మొదలుకొని ధర చెల్లింపు వరకు రైతులను మోసం చేయడమే పనిగా పెట్టుకు న్నారన్నారు అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు

అల్లం, ఆలు సాగులో మెళకువలు పాటించాలి

- శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ



నవతెలంగాణ-జహీరాబాద్

అల్లం, ఆలు సాగులో చిన్న చిన్న మేలుకోలు పాటిస్తే అధిక ఉత్పత్తి సాధ్యమని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ అన్నారు. గురువారం జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలో రైతువేదిక భవనంలో అల్లం, ఆలుగడ్డ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం సంగుపేట్ శాస్త్రవేత్తలు రాహుల్ విశ్వకర్మ రైతులకు ప్రధానం గా అల్లంలో మట్టి ఎగద్రోసే పద్ధతి (ఎర్తింగ్ అప్) వల్ల దుంపను సూర్యరశ్మి నుండి కాపాడటమే గాక, గాలి, నీరు ప్రసరణ సక్రమంగా అంది దుంప బాగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత, ఆలుగడ్డ పంటలో సమగ్ర యాజమాన్యం అనగా నీటి పారుదల, ఎరువుల ఆవశ్యకత, చీడపీడల యాజమాన్య పద్ధతులు రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా ఆలుగడ్డ పంటలో ఎక్కువగా నష్టపరిచే దుంప తొలుచు పురుగు యాజ మాన్యం, నివారణా చర్యలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జహీరా బాద్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్, శ్రీకాంత్, గ్రామ రైతులు మోహన్ , గోపాల్ రెడ్డి, విఠల్ రెడ్డి,రాజు, సలీం శంశుద్దీన్ శివకుమార్ ఆఫ్జల్ మియ బాబు జగన్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

- పలు గ్రామాల్లో అభివృద్ధి, సేవ కార్యక్రమాలు
- పారిశ్రామికవెత్త కె.వి.రెడ్డి



నవతెలంగాణ-కోహిర్

స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో భాగంగా 80 మంది ప్రభుత్వ, పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లను పారిశ్రామిక వెత్త కె.వి.రెడ్డి గురువారం పంపిణీ చేశారు.య ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి, జహీరాబాద్ ఇంచార్జ్ డా:ఏ. చంద్ర శేఖర్, మాజీ ఐ డి సి చైర్మన్ తన్వీర్ మండల పరిధిలోని పిచారగడి తండా, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్,గ్రామాల్లో ప్రముఖ పారిశ్రామిక వేత్త కె. ప్రసాద్ రెడ్డి పలు అభివృద్ధి, సేవా కార్యకక్రమంలో పాల్గొన్నారు. కోత్తుర్ (కె) గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి పనులు ప్రారం భించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడుతూ ప్రజలకు సేవలు అందించడం పట్ల కే ప్రసాద్ రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ అభినందించి సన్మానించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తి అయిన పరిపాలన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నాయని, రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్ , డిసిసి ప్రెసిడెంట్ ముల్తాని , ఉగ్గేల్లి రాములు బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్ మాజీ వైస్ ఎంపీపీ షకీర్అలీ, మాజీ ఎంపీపీ షౌకత్, కోహిర్ పట్టణ అధ్యక్షులు షౌకత్ మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చైన్ స్నాచర్ అరెస్టు

- నిందితుడు వద్ద నుంచి మూడు తులాల పుస్తెలతాడు, బైకు స్వాధీనం



నవతెలంగాణ-పటాన్ చెరు

ఆడవాళ్ళని టార్గెట్ చేస్తూ చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న ఓ దొంగను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు క్రైమ్ సీఐ రాజ్ తెలిపారు. గురువారం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో నిందితుడికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. నారాయణ్ ఖేడ్ నిజాంపేట్ గ్రామానికి చెందిన బుద్ధం దత్తురాజ్ (24) ఈ నెల మూడున మండలంలోని ఇంద్రేశం ఎన్నారై కాలనీకి చెందిన భాగ్యమ్మ మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో స్కూల్ నుంచి కొడుకును తీసుకొని ఇంటికి వస్తున్న క్రమంలో బైక్‌పై వచ్చిన దత్తు రాజు ఒక అడ్రస్ గురించి వాకబ్ చేస్తున్నట్లు నటించాడు. ఆమె తనకు తెలియదంటూ ముందుకు వెళ్లిపోగా వెనకాల నుంచి వెళ్లి మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తేల తాడును లాక్కొని బైక్‌పై పరారయ్యాడు. ఇదే క్రమంలో మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో పోలీసులు వాహనాలను తనిఖీలు చేస్తుండగా బైకుపై వచ్చిన రాజు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించగా చైన్ స్నాచింగ్ గురించి చెప్పాడు. నిందితుడి వద్ద నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు, ఒక బైకును స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు కోటేశ్వరరావు, రజాక్, ఏఎస్ఐ రాజు, హెడ్ కానిస్టేబుల్ మహేందర్, బాలరాజు, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్ చెరు

విద్యార్థి దశ నుంచి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి క్రీడా మైదానంలో సీఎం కప్ మండల స్థాయి పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు పంపిణీచేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థి దశనుండే క్రీడల పై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన వారిని జిల్లాస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో రంగారావు, ఎంపీ ఓ హరి శంకర్ గౌడ్, సీఐ వినాయక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

ప్లాస్టిక్ వాడడం చట్టరిత నేరమని ప్రజలు దుకాణాల యాజమాన్యాలు ప్లాస్టిక్ విక్రయించకూడదని శానిటైజేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మునిసిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయన గురువారం దుకాణాలు తిరిగి ప్లాస్టిక్ వాడుతున్న యాజమాన్యాలకు జరిమానా విధించినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడడం వల్ల అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికైనా దుకాణాల యాజమాన్యాలు ప్లాస్టిక్ వాడడం తగ్గించుకోవాలని సూచించారు. లేనియెడల జరిమానా విధించి చట్టరితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈర్యా నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి సెంట్రల్ జైల్లో లగచర్ల కేసులో నిందితుడిగా ఉన్న ఖైదీ ఈర్యా నాయక్‌కి గుండెపోటు రావడంతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆసుపత్రి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈర్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి సూపరంటెండెంట్ అనిల్ కుమార్‌ను చింతా ప్రభాకర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంది సెంట్రల్ జైల్లో లగుచర్ల ఇద్దరు ఖైదీలు రాఘవేందర్, బసప్పను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గుండె పోటు వచ్చిన ఈర్యా నాయక్‌కు భేడీలు వేసి ఆసుపత్రికి తీసుకురావడం సంస్కారహీనమని, అన్యాయమన్నారు. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పే ప్రభుత్వం రైతులకు బేడీలు వేయడం ఏంటని ప్రశ్నించారు? న్యాయం కోసం పోరాటం చేస్తే సంకెళ్ల వేస్తారా అని అన్నారు. ప్రస్తుతం ఈర్యా నాయక్ పరిస్థితి నిలకడగానే ఉంది... సెకండ్ ఒపీనియన్ కోసం గాంధీకి రిఫర్ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాసాల బుచ్చిరెడ్డి , జైపాల్ రెడ్డి, మామిళ్ళ రాజేందర్, ఆర్ వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

వీరభద్ర స్వామి ఆలయ హుండి లెక్కింపు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని బొంతపల్లి వీరన్న గూడెం వీరభద్ర స్వామి దేవాలయంలో గత కార్తిక మాసం భక్తులు సమర్పించుకున్న కానుకలు హుండీ లెక్కింపు కావించారు. జిల్లా దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు ఆలయ కార్యనిర్వహణాధికారి ఉప్పల శశిధర్ గుప్తా మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు భక్తుల భ్రమరాంబ సేవా సమితి వారి సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు గురువారం నాటికీ రూ.15,35,063/-ల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి తెలిపారు అన్నదాన సత్రం హుండీ ఆదాయం రూ.82,279/-లు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది ప్రతాప్ రెడ్డి, లక్ష్మీనారాయణ వేణు, యాదగిరి, డి కుమార్, సోమయ్య, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నగేష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

అంతర్జాతీయ గొర్రెల పెంపక దారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూరుగడ్డ నగేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం పిఎన్ ఫౌండషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలలో స్థానిక నాయకులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగేష్‌ను పలువురు శాలువాలతో సత్కరించి అనంతరం కేక్‌ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ చాటిన చౌటకూర్ విద్యార్థులు



నవతెలంగాణ-చౌటకూర్

సీఎం కప్ క్రీడల్లో చౌటకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థు లు ఖో-ఖోలో మొదటి బహుమతి సాధించారు. సుల్తాన్పూర్ జేఎన్టీయూ కళాశాలలో చివరి రోజు ఖోఖో ఫైనల్స్‌లో బొమ్మారెడ్డి గూడెం విద్యార్థులతో జరిగిన చివరి మ్యాచ్ లో చౌటకూర్ పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ సుభాష్ బాబు, సుదీర్, సుదర్శన్, పిఈటి లు అరుణ, గాండ్ల రాజు, త్రిశూల్, గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సీఎం కప్ విజేతలకు బహుమతుల ప్రధానం



నవతెలంగాణ-గుమ్మడిదల

సీఎం కప్ మండల స్థాయి క్రీడోత్సవాలు గత రెండు రోజుల నుంచి వాలీబాల్ కబడ్డీ ఖోఖో క్రీడలను నిర్వహించి విజేతలకు గురువారం మండల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మండల ఎంపీడీవో సమక్షంలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో ఎంఈఓ రాంబాబు నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు, మద్ది ప్రతాప్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు పలుగు గోవర్ధన్ రెడ్డి, బిక్షపతి రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ ఏసుపాదం, కాంతం, పిఈటి లు క్రీడాకారులు పాల్గొన్నారు.

జిల్లా కార్యదర్శివర్గంలో ఖేడ్ నుంచి నలుగురికి చోటు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యవర్గంలోకి ఖేడ్ నుంచి నలుగురికి చోటు దక్కింది. జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షులుగా కంబాపురం అశోక్, కాశీనాథ్ జాడవ్ కార్యదర్శులుగా మడుపతి నరేష్, కెలుత్ హరిసింగ్‌లకు చోటు లభించింది. నారాయణఖేడ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, శ్రీ రామ్ నాయక్ నారాయణఖేడ్‌లో నిర్వహించిన సంగారెడ్డి జిల్లా విద్యా మహాసభల్లో ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలపై పలు తీర్మానాలు చేసినట్లు పేర్కొన్నారు. నారాయణఖేడ్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జావిద్ , మహేష్, నాయకులు దత్తురామ్, ఐలాబాయి, శ్యామ్ రావు, గోవింద్, దివ్య, వాసు నాయక్, శ్రీకాంత్, పుత్లిబాయి, స్వరూప రాణి, అయాజ్ అలీ, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు..





నవతెలంగాణ
మెదక్
శుక్రవారం | 13 డిసెంబర్ 2024 | www.navatelangana.com

ఆరోగ్యవంతమైన సమాజం కోసం ఆరోగ్య సేవలు

- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



నవతెలంగాణ-మెదక్

ఆరోగ్యవంతమైన సమాజం కోసం ముఖ్యమంత్రి సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతానని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం మెదక్ జిల్లాలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావ్ పాల్గొన్నారు. మెదక్ పట్టణంలోని అవుసులపల్లిలోని జిల్లా అటవీశాఖ అధికారుల క్వార్టర్స్ ప్రారంభించారు. అటవీ శాఖ పనితీరు ఆదర్శనీయంగా ఉందన్నారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలో నూతనంగా వచ్చిన అంబులెన్స్‌లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రోహిత్ రావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆరోగ్య సేవలు అందాలన్నారు. చిన్న శంకరంపేటలో అంబులెన్స్ సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులోకి రావడం శుభ పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంజోజి డీఎఫ్ఓ, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజమే

- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

క్రీడల్లో గెలుపోటములు సహజమేనని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని గిరిజన గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే సునీత రెడ్డి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. క్రీడల్లో ఓటమి చెందిన విద్యార్థులు బాధపడకుండా విజయం కోసం ప్రయత్నించాలని ఆమె సూచించారు. మండల స్థాయిలో రాణించిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, నరసాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నహిముద్దీన్. ఆర్డిఓ భూపాల్ రెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మధులత, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సత్యం గౌడ్, ప్రసాద్ ,శేఖర్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

పశువులకు గర్భకోశ నివారణ క్యాంపు

- మండల పరిషత్ వైద్యురాలు రేఖా రసజ్ఞ



నవతెలంగాణ-వెల్దుర్తి

పశువులకు గర్భకోష నివారణకు సంబంధించిన (పెరిటిలిటీ) క్యాంపును మండల పరిధి మానేపల్లి గ్రామంలో గురువారం మండల పశు వైద్యాధికారి రేఖ రసజ్ఞ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి రేఖా రసజ్ఞ మాట్లాడారు. గో జాతి, గీత జాతి పశువుల్లో గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యం అందించడం జరిగిందన్నారు. పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు చేశామన్నారు. ఈ వ్యాధులు రావడం వలన గర్భం నిలబడక, ఎదకు రాకపోవడం, తిరిగి పొర్లడం, వంటి సమస్యలు గురించి పాడి రైతులకు వివరించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గర్భ కోశ నివారణ క్యాంపులో 120 పశువులకు వైద్య అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎల్.ఓ పజల్ గోపాలమిత్ర సూపర్వైజర్ సత్యనారాయణ, గోపాల మిత్రులు నవీన్, రమేష్, భాస్కర్, పశు వైద్య సిబ్బంది వెంకట్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

- మండల వ్యవసాయ అధికారి యాదగిరి



నవతెలంగాణ-నార్సింగి

మండల వ్యవసాయ అధికారి యాదగిరి మండల కేంద్రంలోని ఎరు వుల దుకాణాలను గురువారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి పంట కాలం మొదలు కావడంతో దుకాణాలలో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయా అన్న విషయమై తనిఖీ చేశారని, రైతులకు కావాల్సిన అన్ని ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనేటప్పుడు ఆధార్ కార్డు తీసుకుని వచ్చి ఈ పాస్ ద్వారానే ఎరువులు కొనాలని ఆయన తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా రసీదు తీసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకొని ఎరువులు వాడాలని సూచించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు

నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లాలోని ఫుడ్ పాయిజన్ కేసులు నమోదు కాకుండా చూడాలని రాహుల్ రాజు తెలిపారు గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యా సంస్థల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పండగ వాతావరణంలో డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తూ మంచి వాతావరణంలో విద్యాబోధనలు జరిగేలా చూడాలన్నారు. . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌తో పాటు ట్రైబల్ వెల్ఫేర్ డిడి నీలిమ బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్ ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి బిసి సంక్షేమ శాఖ అధికారి మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ కళాశాలను సందర్శించిన ఇంటర్ విద్యాధికారిని



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఇంటర్ కళాశాలను ఇంటర్ విద్యాధికారిని మాధవి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ నరేందర్ గౌడ్, అధ్యాపకుల బృందం అధికారినికి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు, అధ్యాపకులకు పలు సూచనలు, సలహాలు చేశారు. గత సంవత్సరము కంటే ఈ సంవత్సరము ఎక్కువ ఉత్తీర్ణతను సాధించాలన్నారు. కళాశాలలో అధ్యాపకులు అవలంబిస్తున్న బోధన పద్ధతలను చూసి అభినందించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి, వసతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నరేందర్ నర్సింలు, గిర్మియ్య, సల్మా, గ్రేసీ, బాపు రెడ్డి, సూర్య, స్టీవెన్ కళాశాల బోధనేతర బృందం హరీష్, యాదగిరి పాల్గొన్నారు.

భగవంతుడిని మించిన దైవం మరొకటి లేదు

- శ్రీ మాధవానంద సరస్వతి



నవతెలంగాణ-పాపన్నపేట

నాగుసానిపల్లి గ్రామంలో గల శ్రీ ఉమా కేదారేశ్వర క్షేత్రంలో శ్రీ మాధవా నంద స్వామి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ప్రతి నెల జరిగే పూజా కార్యక్రమంలో స్వామివారు పాల్గొనడం విశేషం. స్వామివారు మాట్లాడుతూ భగవంతుని మించిన దైవం మరొకటి లేదన్నారు, ప్రతినిత్యం భగవంతుడిని పూజించడం వల్ల మనకు శుభం కలుగుతుందన్నారు. అర్చకులు రాజశేఖర్ శర్మ,,శ్యాంసుందర్ శర్మ, రామ్ శర్మ, నర్సింలు గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న సెట్ ఎర్రం రవీందర్ సెట్, భూమ య్య సెట్, భూషణం సెట్, శ్రీనివాస్ మహేందర్ నాగరాజ్, భక్తులు పాల్గొన్నారు.

టీఎస్ యుటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా రవి, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్

నవతెలంగాణ-నర్సాపూర్

టీఎస్ యుటీఎఫ్ నర్సాపూర్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పద్మారావుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రవి, ఉపాధ్యక్షులుగా అస్రా షాహిన్, డాకియా ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారిగా రమేష్ రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్‌గా అప్పలనాయుడు, పత్రికా కన్వీనర్‌గా పెంటయ్య, క్రీడా సబ్ కమిటీ కన్వీనర్ గా రవి, సాంస్కృతిక సబ్ కమిటీ సోషల్ మీడియా కన్వీనర్‌గా వసురం, అకాడమిక్ కన్వీనర్‌గా ఆర్ శేఖర్, తదితరులను ఎన్నుకున్నారు.

రాజీయే రాజమార్గం

- జడ్జి ఆర్ సిరి సౌజన్య



నవతెలంగాణ-నర్సాపూర్

రాజీయే రాజమార్గమని నర్సాపూర్ మున్సిప్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ సిరి సౌజన్య అన్నారు. గురువారం నర్సాపూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించి కక్షిదారుల మధ్య రాజీ కుదిరించి వీలైన కేసులను కొట్టివేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ చిన్నచిన్న తగాదాలతో కేసుల్లో ఇరుక్కుని కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. స్నేహభావంతో ఒకరికి ఒకరు రాజీ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసులు సిబ్బంది ఉన్నారు.

వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-పాపన్నపేట

ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పాపన్నపేట మండలం యూసుపేట లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సర్వే పారదర్శకంగా నిర్వహిం చాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్‌ను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే శరవేగంగా సాగుతుందని. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. జిల్లాలో ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోంది. అని వివరించారు. పాపన్నపేట తహశీల్దార్ సతీష్, ఆర్ఐ నాగరాజు, ఎంపీఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

ఆటల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-కౌడిపల్లి

క్రీడల్లో గెలుపోటములు సహజమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం కౌడిపల్లి బాలుర జిల్లా పరిషత్ పాఠశాలలో సీఎం కప్ క్రీడల ముగింపు సభ నిర్వహించారు. సునితా రెడ్డి మాట్లాడుతూ చిన్ననాటి క్రీడలకు దూరమై విద్యార్థినీ విద్యార్థులు ఫోన్లు వాడుతూ ఆన్లైన్ గేమ్‌లకు అలవాటై చిన్న చిన్న వాటికి పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. క్రీడలపై దృష్టి సారిస్తే మంచి ఆరోగ్యంతో పాటు మెదడు షార్ప్‌గా పని చేస్తుందన్నారు. గతంలో కంటే ఈసారి క్రీడల్లో తక్కువ మంది పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కీలకమన్నారు. ఆటలతో పిల్లలకు మంచి ఆరోగ్యంతో పాటు కొత్త ఎంజైమ్స్ ఉత్పత్తి అవుతాయన్నారు.

ఈనాటి ఓటమి రేపటికి నాంది

జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు సభకు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి హాజరై మాట్లాడారు. ఈనాటి ఓటమి రేపటికి నాంది అని, ఓటమి చెందిన విద్యార్థిని విద్యార్థులు వెనకడుగు వేయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుతారని తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల ఎంతోమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్నారని గుర్తు చేశారు. గ్రామీణ క్రీడలు మరిచి ఫోన్లో గేమ్స్ ఆడటం వల్ల భవిష్యత్తులో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని దీనికి తోడు చిన్నవాటికి పెద్ద పెద్ద నిర్ణయాలు తీసుకుంటూ సెల్‌ఫోన్‌కు బానిసై తల్లిదండ్రులకు శోకాన్ని నింపుతున్నారని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ సాయిబాబా, ఎంపీడీవో శ్రీనివాస్, మండల విద్యాధికారి బాలరాజ్, తహశీల్దార్ ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, నాయకులు మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రామా గౌడ్, దుర్గారెడ్డి, నాయకోటి శ్యాంసుందర్రావు పితఈటిలుఉన్నారు

క్రీడలలో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-పాపన్నపేట

క్రీడలలో గెలుపోటములు సహజమని, ఓడినవారు కష్టపడి మళ్ళీ గెలవడానికి కృషి చేయాలని పాపన్నపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో మూడు రోజులపాటు కొనసాగిన సీఎం కప్ క్రీడల ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు, సీఎం కప్ మండల స్థాయి పోటీలలో మూడు రోజులపాటు కబడ్డీ వాలీబాల్ , కోకో పోటీలకు సంబంధించి మొత్తం 70 టీములు పాల్గొన్నాయి. చివరి రోజు జరిగిన కోకో పోటీలలో మహిళా విభాగంలో మిన్పూర్ పంచాయతీ మొదటి స్థానం దక్కించుకోగా రెండవ స్థానం కుర్తివాడ, కైవసం చేసుకుంది. పురుషుల విభాగం లో కుర్తి వాడ ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, రెండో స్థానాన్ని కొత్తపల్లి దక్కించుకుంది, ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీలు నరేష్ కుమార్, రమేష్, మహిపాల్, రాజేందర్, ప్రభాకర్, రూపేందర్, రేణుక పాల్గొన్నారు.

విపత్తుల నుంచి రక్షణ పొందేందుకు విద్యార్థులకు అవగాహన



- జాతీయ విపత్తు నివారణ దళం స్కూల్ సేఫ్టీ ప్రోగ్రాం

నవతెలంగాణ-వెల్దుర్తి

హైదరాబాద్ షేక్ పేట వద్ద గల పదవ బెటాలియన్‌కు చెందిన జాతి విపత్తు నివారణ దళం ఆధ్వర్యంలో స్కూల్ సేఫ్టీ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మండల పరిధి కుక్కునూరు ఉన్నత పాఠశాలలో విపత్తుల నుండి తమను ఎలా రక్షించుకోవాలి, ఇతరులను ఎలా రక్షించాలి అనే అంశంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, వరదల నుంచి ఎలా రక్షణ చెప్పటానికి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేయగానే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రక్షణ పొందే స్థలాలకు వెళ్ళేటప్పుడు తమ వెంట ఏ వస్తువులు తీసుకెళ్లాలి, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్స్పెక్టర్ గౌతం కుమార్, గౌరవ్ యాదవ్, కానిస్టేబుల్ నాగరాజ్, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, యాదవ్ కుమార్, సందీప్ రియాజ్‌లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాదంలో గాయపడినప్పుడు అందుబాటులో ఉన్న వస్తువులతో ఎలా ప్రథమ చికిత్స చేసుకోవాలి, విపత్తులు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వస్తువులను తమ రక్షణ కోసం ఎలా వాడుకోవాలి, తదితర అంశాలపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీతారాం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి



- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

నవతెలంగాణ-హవేలి ఘనపూర్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కప్ పోటీలు జిల్లా ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. నూతన జిల్లా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరశురామ్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, ఆయా మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ఎంపీడీవో రవీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రేణుక,మండల విద్యాధికారి మధుమోహన్, ఉప తహసిల్దార్ నవీన్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు భూపతి యాదవ్, శేఖర్, పోశెట్టి, రామ్, ఆదిల్ పాషా, పవన్ రిజ్వాన్, ప్రశాంత్, పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- గైర్హాజరైన ఉద్యోగులపై ఆరా తీసిన కలెక్టర్
- పాపన్నపేట మండలం పొడ్చ న్ పల్లి హెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-పాపన్నపేట

జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టర్ గురువారం ఉదయం పాపన్నపేట మండలం పొడచంపల్లి పి.హెచ్.సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దవాఖానలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, రోగుల ఓపి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. కేవలం దవాఖానలో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ సకాలంలో ఆసుపత్రులకు హాజరై రోగులకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గైర్హాజరైన ఉద్యోగులపై సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫోన్ ద్వారా ఆరా తీశారు. నివేదికల సమర్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని,ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని పరిసరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడలు



నవతెలంగాణ-వెల్దుర్తి

తెలంగాణ క్రీడా సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్పు 2024 మండల స్థాయి క్రీడలు గురువారంతో ముగిసాయి. ముగింపు సమావేశానికి మాసాయిపేట మండల తహశీల్దార్ జ్ఞాన జ్యోతి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులు ప్రధాన చేశారు. కొత్తగా ఏర్పాటైన మాసాపేట మండలం కేంద్రంలో మండల స్థాయి క్రీడలు అద్భుతంగా నిర్వహించారని, మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను మాసాయిపేట వేదిక కావాలని అన్నారు. మాసాయిపేట మండల ఇన్చార్జి అభివృద్ధి అధికారి ఉమాదేవి అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. మండల స్థాయి క్రీడల్లో కబడ్డీ పురుష విభాగంలో రామంతపూర్ గ్రామం జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, అచ్చంపేట గ్రామ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. కోకో పురుషుల విభాగంలో రామంతపూర్ తాండా జట్టు ప్రథమ స్థానంలో నిలువగా, మాసాయిపేట గ్రామ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. వాలీబాల్ విభాగంలో జట్టు ప్రథమ స్థానం నిలువగా , రామంతపూర్ గ్రామ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. మహిళల విభాగంలో కబడ్డీ కోకోలో మాసాయిపేట జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. రామంతపూర్, నాసానిపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ముగింపు సమావేశంలో మాసాపేట మండల విద్యాధికారి లీలావతి, తాజా మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ నాగిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మపురి వివిధ గ్రామాల ఉపాధ్యాయులు కార్యదర్శులు క్రీడాకారులు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం కప్పు 2024 క్రీడా పోటీలు ముగింపు



నవతెలంగాణ-వెల్దుర్తి : తెలంగాణ క్రీడ సాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్పు 2024 మండల స్థాయి క్రీడలు గురువారంతో ముగిశాయి. ముగింపు సమావేశానికి ఎంపీడీవో ఉమాదేవి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎస్సై రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్యతో కలిసి బహుమతులు ప్రధానోత్సవం చేశారు. వెల్దుర్తి మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడలు అద్భుతంగా నిర్వహించారని మున్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను వెల్దుర్తి వేదిక కావాలని జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి అన్నారు. ఎంపీడీవో ఉమాదేవి అధ్యక్షతన ముగింపు సమావేశం నిర్వహించారు. కబడ్డీ ప్రథమ స్థానంలో వెల్దుర్తి గ్రామం, రెండవ స్థానములో కుక్కునూరు కైవసం చేసుకున్నాయి. వాలీబాల్ మొదటి ప్రస్థానం మానేపల్లి, రెండో స్థానం కుకునూర్ గ్రామాలు గెలుచుకున్నాయి. ఖోఖో క్రీడల్లో మొదటి స్థానం వెల్దుర్తి, రెండవ స్థానం కుకునూరు కైవసం చేసుకున్నాయి. ఈ ఆటల పోటీలను నిర్వహించిన ఫిజికల్ డైరెక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన జూనియర్ కాలేజ్ బాలికలు



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలన ఏడాది పూర్తి అయిన సందర్భంగా విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహిస్తున్నారు. స్థానిక తహశీల్దార్ షేక్ కరీం, ఎంపిడిఓ ఆనంద్, మండల విద్యాధికారి మురళీ మోహన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన పోటీలు విద్యార్థులు, వీక్షకుల కేరింతల, హర్షధ్వానాల మధ్య రసవత్తరంగా జరిగాయి. సీఎం కప్ ఆటల పోటీలలో ప్రభుత్వ ఇంటర్ కళాశాల బాలికలు కబడ్డీ, ఖో ఖో ఆటలలో విజేతలుగా నిలువగా వారికి అధికారులు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. మరో వైపు నిర్వహించిన బాలుర కబడ్డీ, ఖో ఖో ఆటల పోటీలలో పెద్ద తాండా జట్టులు విజేతలుగా నిలిచి బహుమతులను, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రన్నింగ్ పోటీ విజేతలకు కూడా ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఉన్నత పాఠశాల పీడీ అశోక్ పటేల్‌తో పాటు మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్, ఫిషెర్మన్ మండల అధ్యక్షుడు సుధాకర్, యూత్ అధ్యక్షుడు బాచి స్వామి పాఠశాల, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
సిద్దిపేట
శుక్రవారం | 13 డిసెంబర్ 2024 | www.navatelangana.com

నాణ్యతతో కూడిన భోజనాన్ని వడ్డించాలి



- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి

నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ పలు జిల్లాలో సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విద్యార్థులు అవస్థలు గురవుతున్నారని వారు గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు గజ్వేల్ లో రావద్దని విద్యార్థులకు మంచి భోజనం, మంచి తాగు నీటిని అందించాలని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. విద్యార్థులను సైతం భోజనం ఎలా ఉన్నది అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ విషయంలో స్థానిక వార్డును, పాఠశాలలో ఉపాధ్యాయులు తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా ముఖ్యంగా విద్యార్థినుల వ్యక్తిగత ఆరోగ్యం పై మహిళా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు గంగిశెట్టి చందనా రవీందర్, చందు, శ్యామల మల్లేశం యాదవ్, కో ఆప్షన్ సభ్యులు హసీనా ఉమ్మర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ హితం కోసం పార్టీలకు అతీతంగా ముందుంటాం..



నవతెలంగాణ-మిరుదొడ్డి

సమాజ హితం కోసం చేసే కార్యక్రమాలకు పార్టీలకు అతీతంగా ముందుంటామని కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలంలో ఈనెల 13వ తేదీ నుంచి 22వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో యాంటీ డ్రగ్స్ యూత్ ఫోర్స్ ఆర్గనైజర్‌తోట కమలాకర్ రెడ్డి నిర్వహించే, రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా డ్రగ్స్ నిర్మూలన కోసం పాల్గొంటామని, యువత కూడా పాల్గొనాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు మల్లేశం తెలిపారు. ధర్మారం గ్రామంలో అఖిలపక్ష పార్టీ నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ సమాజంలో చాప కింద నీరుల డ్రగ్స్ మహమ్మారి విస్తరించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్‌కు బానిసైన యువత ఆత్మహత్యలు చేసుకోవడం రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బాలరాజు, శ్రీనివాస్, లింగం, పరశురాములు, యాదగిరి, కనక రెడ్డి, ఐలయ్య, కొండల్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదలకు ఎంతో మేలు



నవతెలంగాణ-సిద్ధిపేట

ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు వాహిద్ ఖాన్ అన్నారు. గురువారం 28వ వార్డులో ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలను మున్సిపల్ సిబ్బంది యాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీ వారితో, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు వార్డులో స్వంత స్థలం ఉన్న వారికి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా రూ.5లక్షలను లబ్దిదారులకు నేరుగా చేరే విధంగా సర్వే నిర్వహించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నవతెలంగాణ-సిద్ధిపేట

పట్టణంలో నేడు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆదర్శ నగర్, మైత్రి వనం, మహాశక్తి నగర్, మరాఠీ నగర్, రాజేంద్ర నగర్, విఘ్నేశ్వర నగర్, వినాయక్ నగర్, కాకతీయ నగర్ లో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. ప్రజలు తమ సహకరించాలని కోరారు.

జాతీయస్థాయి క్రీడలకు 'ఆదర్శ విద్యార్థిని'



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ సెకండి యర్ చదువుతున్న గుండె అన్విత జాతీయస్థాయి ఎస్‌జీ ఎఫ్ అండర్-19 హ్యాండ్ బాల్ ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ అందె గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు అన్విత ఎంపికైనట్లు తెలిపారు . డిసెంబర్ 17న జాతీయ స్థాయి పోటీల్లో పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో తెలంగాణ జట్టు తరపున ఆడనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో కూడా రాణించి తెలంగాణ జట్టుకు అదేవిధంగా మన సిద్దిపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారిని అన్విత,ను కళాశాల , అధ్యాపకుల బృందం , పీడి దామెర ప్రేమ్ కుమార్ లు అభినందించారు.

దమ్మక్కపల్లిలో కొండచిలువ కలకలం



నవతెలంగాణ-కొండపాక

మండలంలోని దమ్మక్కపల్లిలో కొండచిలువ కనబడడంతో కలకలం లేచింది. గ్రామానికి చెందిన బండి మల్లయ్య అనే రైతు తన వ్యవసాయ పొలంలో చదును చేస్తుండగా కొండచిలువ కనబడింది. వెంటనే దానిని చంపేసి పక్కన పడి వేశాడు. పొలంలో కొండచిలువలు కనబడడంతో రైతులు కలవర పడుతున్నారు. కొండపాక , మర్పడగ శివారుల్లో కొండచిలువ కనబడిన సంఘటనను ఇటీవల ఏర్పడ్డాయి.

నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలి

- జిల్లా వ్యవసాయ రాధిక.



నవతెలంగాణ-తొగుట

రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని జిల్లా వ్యవసాయ రాధిక అన్నారు. గురువారం తొగుట మండల కేంద్రం, వెంకట్రావుపేటలోని ఎరువుల దుకాణలను ఆకస్మికంగా తనిఖీ చేశారు, రికార్డులు పరిశీలించారు. ఈ సంధ్బంగా ఆమె మాట్లాడుతూ డీలర్స్ అందరు విధిగా ఈ పాస్ మెషిన్ ద్వారానే ఎరువులు అమ్మాలని ఆదేశించారు. ఈ యాసంగి పంటలు సాగు చేసే రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలన్నారు. ఈ తనిఖీలో వ్యవసాయ అధికారి మోహన్, డీలర్లు నర్సింలు, తదితరులు ఉన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి



నవతెలంగాణ-కొండపాక

మండలంలో సిరిసన గండ్ల గ్రామంలో పేకాట స్థావరంపై గురు వారం 3 టౌన్ పోలీస్‌లు టాస్క్ ఫోర్స్ పోలీసులు కలిసి దాడి చేశారు. గ్రామంలోని గణప తి రెడ్డి ఇంట్లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పారిపోయాడు. వారి వద్ద నుంచి రూ.2041 నగదు ను, ఏడు మొబైల్ ఫోన్లు, 5 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డా॥ అనిత అబ్రహం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల గజ్వేల్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ అనిత అబ్రహం పదోన్నతి పొందారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంగారెడ్డిలో అసోసియేట్ ప్రొఫెసర్ ఇంగ్లీష్‌గా పనిచేస్తు ప్రిన్సిపల్ గా పదోన్నతి పొందింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక అధ్యాపకేసర సిబ్బంది ఆమెను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి విషయంలో విద్యార్థినులకు విద్య సౌకర్యాల విషయంలో నేను ముందుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, కస్తూరిబాయ్, డాక్టర్ ఉమారాణి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ వీరయ్య సార్, జయరాజ్ సార్, ఐక్య కోఆర్డినేటర్ ఎం ఎం లక్ష్మి, డాక్టర్ మురళీధర్ పాల్గొన్నారు.

ఎన్సీసీ విద్యార్థికి సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ ఎన్సీసీ విద్యార్థి కే సాగర్ గుజరాత్‌లోని జునాగడ్ లో జరిగిన "రాక్ క్లైమ్బింగ్ ప్రత్యేక శిబిరాని"కి వెళ్లి వచ్చిన సందర్భంగా అతన్ని కళాశాల ప్రిన్సిపల్ అంజుమ్ సన్మానించారు. గురువార ఈ సన్మానా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఎన్సీసీలో భాగంగా నిర్వహించే ప్రత్యేక శిబిరాల్లో రాక్ క్లైమ్బింగ్ ఒకటి. ఈ శిక్షణలో రాతి కొండలు ఎక్కడంలో మెలకువలు ,విపత్తుల సమయంలో ప్రజలను ఆదుకోవడానికి ఈ మెలకువలు నేర్పిస్తారని తెలిపింది. నిజామాబాద్ గ్రూప్ నుంచి కళాశాలకు చెందిన కే సాగర్ ఎంపికై ఈ శిక్షణ పూర్తి పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీసీ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్యక్షా..ఇంకెప్పుడూ..

- తిరిగి కలుపుతామన్న రేవంత్ రెడ్డి హామీకి ఏడాది..
- అటకెక్కిన మాజీ పీసీసీ అధ్యక్షుడి హామీ
- శాసనసభ సమావేశాల్లో ఎమ్మెల్యే ప్రస్తావించాలని పలువురి వినతి
- మండలాన్ని తిరిగి కరీంనగర్‌లో కలుపాలని పలువురి డిమాండ్



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్రంలో 2016లో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం పేరునా కొత్త జిల్లాలను పునర్విభజన చేసింది. మానకొండూర్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని గత ప్రభుత్వం రాజకీయ స్వార్థం కొరకు మూడు ముక్కలు చేసింది. నియోజకవర్గంలోని బెజ్జంకి మండల ప్రజల మనోభావాలను లెక్కచేయకుండా మండలాన్ని రెండు మండలాలుగా విభజించి గన్నేరువరాన్ని కరీంనగర్ జిల్లాలోనూ, బెజ్జంకి మండలాన్ని సిద్దిపేట జిల్లాలో బలవంతంగా కలిపింది. దీంతో బెజ్జంకి మండలం ఉనికిని కోల్పోయింది.దీంతో మండల ప్రజలు పునర్విభజనతో నేటికి పుట్టెడు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా గత ప్రభుత్వం సిద్దిపేట జిల్లాలో కలిపారని తిరిగి ఈ మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలుపుతామని ఎన్నికల సందర్భంగా నాటి పీసీసీ అధ్యక్షుడు, నేటి సీఎం రేవంత్ రెడ్డి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామ శివారులోని టోల్ ప్లాజా వద్ద నవంబర్ 23, 2023న నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి వెంటనే నిలబెట్టుకునేలా కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక చొరవచూపాలని మండలంలోని మెజారిటీ ప్రజలు కోరుతున్నారు. తనను గెలిపిస్తే మండలాన్ని కరీంనగర్ జిల్లాలో పున్ణవిలీనం చేసి ప్రజల అకాంక్షను నెరవేరుస్తానని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా సత్యనారాయణ గెలిచి ఏడాది పూర్తయిన హామీని అమలు చేయడానికి కనీస ప్రయత్నం చేయకపోవడం హామీని విస్మరించడమేనని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రభుత్వం మళ్లీ ఎన్నికల దాకా హామీ అంశాన్ని సాగదీస్తుందని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితులలోనూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన రావడానికి ముందే మండలాన్ని కరీంనగర్ జిల్లాలో కలిపి తీరాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

> గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలు మండల ప్రజలకు ప్రాణ సంకటంగా మారాయి. విద్య, వైద్య, రవాణ, ఉపాధి సౌకర్యాల్లో పదేళ్లు ప్రజలు అన్యాయానికి గురయ్యారు. గత ప్రభుత్వం చెప్పిందే వేదం చేసిందే శాసనమన్న చందంగా వ్యవహరించింది. ప్రభుత్వం మారితే మా సమస్యలు తీరుతాయనుకున్న ప్రజల ఆశలు నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో అడియాశలవుతున్నాయి. 2023 శాసనసభ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థిని గెలిపించండి మా ప్రభుత్వం ఏర్పాడ్డాకా బెజ్జంకి మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాల్లో కలుపుతామని టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి ఏడాది దగ్గరపడుతోంది. టీపీసీసీ అధ్యక్షుడి హెూదాలో ప్రజలకిచ్చిన హామీ అటకెక్కిందని మండలంలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రస్తుత శాసనసభ సమావేశాల్లో బెజ్జంకి మండలాన్ని తిరిగి కలుపుతామన్న హామీ అంశాన్ని ప్రస్తావించి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని పలువురు మండల ప్రజలు కొరుతున్నారు.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం..



మండలాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలుపాలనే హామీని సీఎం రేవంత్ రెడ్డికి గుర్తుకు తీసుకువెళ్లేలా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్తాం.

ముక్కీస రత్నాకర్ రెడ్డి, మండలాధ్యక్షుడు, బెజ్జంకి

రైతు సంక్షేమానికి కృషి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ అన్నారు. గురువారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సారెడ్డి సూచించిన బాటలో ముందుకు వెళుతూ రైతు సంక్షేమానికి నియోజకవర్గంలో కృషి చేస్తున్నామని తెలిపారు. 29 లక్షల మందికి రైతు రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. ప్రజా సంక్షేమాన్ని మరిచిన బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులను నర్సారెడ్డి దృష్టికి తీకువచ్చి పూర్తి చేస్తామన్నారు. గజ్వేల్ రింగ్ రోడ్డు, కోట మైసమ్మ రోడ్డు విషయములో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వారు తెలిపారు. సంబంధిత బాధితులతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కో ఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, బంజారా రాజు, గాడిపల్లి శ్రీనివాస్, అజ్గర్, మల్లారెడ్డి, ఆజీమ్, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి క్రీడల్లో రాణించాలి

- మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి విద్యార్థి, విద్యార్థిని క్రీడల్లో రాణించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం గజ్వేల్ ఎడ్యుకేషన్ అబ్బులో సీఎం కప్పు క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.కౌన్సిల్ సభ్యులు గంగిశెట్టి చందనా రవీందర్, శ్యామల మల్లేశం యాదవ్, చందు, కో ఆప్షన్ సభ్యులు రాజు, ఉమర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య వృత్తి రీత్యా మరింత ఎదగాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం కమిషనర్ జన్మదిన వేడుక సందర్భంగా స్థానిక కౌన్సిల్ సభ్యుల తో కలిసి కమిషను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి పాలకవర్గంతో తన వంతు సహకారం అందిస్తున్నారన్నారు. మున్సిపల్ పరిధిలోని మౌలిక సదుపాయాల సమకూర్చడం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశిస్తున్నామన్నారు. అంతకుముందు జర్నలిస్టు మిత్రులు పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యకమంలో కౌన్సిల్ సభ్యులు గంగిశెట్టి చందన రవీందర్, చందు, శ్యామల మల్లేశం యాదవ్, గంగిశెట్టి రాజు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

వేస్ట్ డీకంపోజర్‌తో వరి కొయ్యలను కుల్లగొట్టడం సులభం

- వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున



నవతెలంగాణ-తొగుట

వేస్ట్ డీకంపోజర్‌తో వరి కొయ్యలను కుల్లగొట్టడం చాలా సులభమని వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున అన్నారు. గురువారం మండలంలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామం రైతు అంజా గౌడ్ వేస్ట్ డీకంపోజర్ వినియోగించిన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యకాలు పొలంలో సరిగ్గా కుళ్ళిపోక నాటు వేసిన అనంతరం వేరు వ్యవస్థకు సరిగ్గా ఆక్సిజన్ అందక వేర్లు కుళ్ళిపోవడం, ఆకులు ఎర్రబడడం వలన మొక్క పెరుగుదల ఆగిపోతుం దని తెలిపారు. ప్రధాన పొలం తయారీలో కొయ్యకాలు పూర్తిగా కుళ్లిపోయేటట్టు చూసుకోవాలని సూచించారు. కొయ్యకాలు గడ్డిని తగల బెట్టడం వల్ల భూమికి సిలికాన్ అందకుండా పోతుందని వివరించారు. వరి కొయ్యకా లు తగలపెట్టకుండా వేస్ట్ డీకంపోజర్ దున్నే పది రోజుల ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించి ఎకరానికి పొడి రూపంలో ఉన్న వేస్ట్ డీకంపోజర్ ఇసుకలో కలిపి చల్లుకోవాలన్నారు. ద్రవ రూపంలో లీటర్ ద్రవాన్ని 200 లీటర్ నీళ్లలో పొలంలో పిచికారి చేసుకోవాలి, పొలం తడిగా ఉండేటట్టు చూసుకోవాలని కోరారు. వరి కొయ్యకాలు తొందరగా కుళ్లిపోయి పంటకు మంచి పోషకాలు అందుతాయి, అధిక దిగుబడి పొందుతారు అని తెలిపారు.

ప్రజా మహసభలో గద్దర్ పుస్తకాల అవిష్కరణ



నవతెలంగాణ-మిరుదొడ్డి/దౌల్తాబాద్/రాయపోల్

15న సిద్దిపేట విపంచి కళా నిలయంలో గద్దర్ ఫౌండేషన్ అధ్వర్యంలో జరిగే ప్రజా మహసభలో ప్రజా యుద్ధ నౌక గద్దరన్న రచించిన నాలుగు పుస్తకాలను అవిష్కరించనున్నట్లు ఎండీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు బిక్షపతిలు ,డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీమ్ శేఖర్,-డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు తెలిపారు. గురువారం మండలంలోని లింగుపల్లిలో కిరణ్, అక్బర్‌పేట-భూంపల్లిలో భీమ్ శేఖర్, దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామంలో, రాయపోల్ మండల కేంద్రం, ఆరేపల్లి గ్రామాలో బ్యాగరి వేణు గద్దర్ ప్రజామహసభ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు వేర్వురుగా మాట్లాడుతూ ఈ మహ సభకు ముఖ్య అతిథి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ప్రెస్ అకాడమి మాజీ చైర్మెన్ అల్లం నారాయణ, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య, తెలంగాణ సాహిత్య అకాడమి మాజీ చైర్మెన్ నందిని సిధారెడ్డి, కవి,గాయకులు, గద్దర్ ఫౌండెషన్ వ్యవస్థాపక కార్యదర్శి, గద్దర్‌కుమారుడు జి.వి.సూర్యకిరణ్, వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గోంటారని తెలిపారు. ఈ మహసభలో గద్దర్ రాసిన పుస్తకాలైన పాటల జీవకణం, తరగని గని, లష్కర్, అండర్ గ్రౌండ్ పుస్తకాలను ఆవిష్కరించనున్నామన్నారు.ఈ మహసభ ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు, ప్రజా సంఘాలు దళిత, బహుజన సంఘాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నవీన్, బాల్ నర్సు, శంకర్, స్వామి, రామచంద్రం, గణేష్, లక్ష్మణ్, రాజు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలతో రైతులకు ఆర్థిక లాభాలు



నవతెలంగాణ-కోహెడ

ఆయిల్‌పామ్ తోటలతో రైతులకు ఆర్థిక లాభాలు చెకూరుతాయని మండల వ్యవసాయ అధికారి సతీష్, ఉద్యానవన అధికారి బాలాజి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులకు సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ పంటకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని సూచించారు. అలాగే ప్రభుత్వం సబ్సిడీలను అందించి పంట సాగుకు ప్రోత్సహిస్తుందన్నారు. ఆయిల్‌పామ్ పంటలకు ఎలాంటి చీడపీడల బెడద, కోతులు, అడవిపందుల బెడద ఉండదని అంతర పంటలు సాగుచేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీధర్‌రెడ్డి, శివ, రాకేష్, మహిపాల్‌రెడ్డి, ఆయిల్‌ఫెడ్ క్షేత్ర అధికారులు రాము, యేసుమని తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం సీఎం సహాయనిధి

- దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్

నవతెలంగాణ-దౌల్తాబాద్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని, దీన్ని ద్వారా లబ్ధిపొందుతూ మెరుగైన వైద్యం చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని దుబ్బాక నియోజకవర్గ మన్ కీ బాత్ కన్వీనర్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలం లోని సూరంపల్లి గ్రామంలో లబ్దిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ ఆదేశాల మేరకు ఆ గ్రామానికి చెందిన జ్ఞానగారి నర్సింలుకు రూ.44,500 వేల చెక్కును అందజేశామన్నారు. నిరుపేద కుటుంబాల ప్రజలు అనారోగ్యానికి గురైతే వైద్యం సీఎం సహాయ నిధి ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా చికిత్స తీసుకోవచ్చన్నారు. పేదల పక్షాన పోరాడే ప్రజా నాయకులు ఎంపీ రఘునందన్ రావు, ఆయన సహకారంతోనే పని చేశామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎవరు అనారోగ్యానికి గురైన సీఎం సహా యం నిధి పథకం ద్వారా లబ్ధి పొందాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చిందం నర్సింలు, కేసోల్ల యాదయ్య, వరిగంటి కిరణ్, దోమల బాలరాజు, గట్ల కనకయ్య, భాను ప్రసాద్ పాల్గొన్నారు.



జీపీ పోలింగ్ కేంద్రాల ఫైనల్ లిస్ట్ విడుదల



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ఫైనల్ డ్రాఫ్ట్ లిస్టను గురువారం ఎంపీడీవో గడ్డం కృష్ణయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని 27 గ్రామాల్లో మొత్తం ఓటర్లు 37 వేల 644 కాగా ఇందులో పురుషులు 18 వేల 599, మహిళలు 19 వేల 44, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నట్లు తెలిపారు. అలాగే మొత్తం వార్డులు 244 కాగా పోలింగ్ కేంద్రాలు 244గా ఉన్నట్లు తెలుపుతూ ఏవైనా అభ్యం తరాలు ఉంటే తెలపాలని మండల పార్టీ నాయకు లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ఎంపీవో ఎం.శోభ, బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపి, బీఎస్పీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, నాయకులు పిల్లి నర్సయ్య, తిప్పారపు నాగరాజు, పోలవేని కుమారస్వామి, బండారు లక్ష్మణ్, చల్ల సత్తిరెడ్డి, కొమ్ముల రాంచంద్రరెడ్డి ఉన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

- దుబ్బాక ఏడీఏ మల్లయ్య



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఫర్టిలైజర్ దుకాణ యజమానులు, డీలర్లు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక రేట్లకు విక్రయిస్తే చర్యలు తప్పవని దుబ్బాక ఏడీఏ మల్లయ్య అన్నారు. గురువారం దౌల్తాబాద్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాలకు సంబంధించిన లైసెన్సులు, ధరల పట్టికను అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గొడుగుపల్లి గ్రామంలో రైతుల వ్యవసాయ పొలాలను పరిశీలించారు. వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చితే భూసారం దెబ్బతింటుందని పాటు సూక్ష్మజీవులు నశిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈవోలు సంతోష్ కుమార్, బాబురాజు, ఫర్టిలైజర్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ఆయిల్ పామ్ సాగుపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలని ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి అనిల్ కుమార్ అన్నారు. గురువారం గజ్వేల్ మండలంలోని అహ్మదిపూర్ గ్రామంలో ఉద్యాన శాఖ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏడీఏ బాబు నాయక్, ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు విశిష్టత, ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు, ఉద్యాన శాఖ ద్వారా అందించే రాయితీ వివరాలను రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టడం వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గి నికర ఆదాయం పెరుగుతుందన్నారు. ఆయిల్ పంట పైన ఆసక్తి ఉన్న రైతులు తమకు దగ్గరలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు సమాచారం అందించాలన్నారు. అంతేకాకుండా మండల వ్యవసాయ అధికారి, ఆయిల్ ఫెడ్ కంపెనీ ప్రతినిధులకు గాని దరఖాస్తు చేసుకుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏ ఓ నాగరాజు క్లస్టర్ ఏఈఓ అనూష, ఆయిల్ ఫెడ్ ఫిల్డ్ ఆఫీసర్ రైతులురాంచంద్ర రెడ్డి, రాజిరెడ్డి, రాంరెడ్డి, ముత్యాంరెడ్డి, నరేష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 13 డిసెంబర్ 2024 | www.navatelangana.com

పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి

-మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత వెంకన్న

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రతగా ఉంటుందని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు మమత కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులందరూ హెల్త్ క్యాంప్ నిర్వహించినప్పుడు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి అయినా హెల్త్ చెకప్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బొజ్జ హరీష్ , సుప్రజ నవీన్ రావు , సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం , వైద్యాధికారులు డాక్టర్ మమత రెడ్డి , శ్రీకాంత్ అరుణ్, సాయి, భాస్కర్ గౌడ్, జవాన్లు సారయ్య, ప్రభాకర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

షమీం అత్తర్‌ను కలిసిన మాల మహానాడు నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట



ఎస్సీ వర్గీకరణ అంశంపై వేసిన వన్ మెన్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ షమీం అత్తర్‌ను హైదరాబాదులో కలిసినట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ తెలిపారు. గురువారం అయన మాట్లాడుతూ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి మాలలకు అన్యాయం జరుగుతుందని, సిద్దిపేట జిల్లాలో మూడెకరాల భూమిలో మాల, మాల ఉపకులాలకు 47 మరియు మాదిగ, మాదిగ ఉప కులాలకు 265 మందికి లబ్ది జరిగిందని, దళిత బంధులో 136 మాలలకి, మాదిగలకు 360 మందికి లబ్ది జరిగిందని, డైరీ స్కీమ్ లో మాలలకు 1540, మాదిగలకు, 4152 యూనిట్లు ఇవ్వడం జరిగిందని, మాలలకు ఒక్క జిల్లాలోనే ఈ విధంగా అన్యాయం జరుగుతుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎంత అన్యాయం జరుగుతుందో అర్థమవుతుందని అన్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బొమ్మల్లో విజయ్, పాకనాటి రాజు, అమ్ముల వెంకటయ్య, దువ్వల వంశీ కృష్ణ పాల్గొన్నారు.

రేషన్ షాప్ ప్రారంభం

నవతెలంగాణ-నంగునూరు



మండలంలో అప్పలాయ చెరువు గ్రామంలో ఇటీవల మంజూరైన (చౌక ధరల దుకాణం) రేషన్ షాప్ నంబర్ నెం.3820031 గురువారం ప్రారంభమైంది. షాపును గ్రామ ప్రత్యేక అధికారి అధ్యక్షతన గ్రామ కార్యదర్శి మాధురి, డీలర్ కొమ్మూరు భాగ్యలక్ష్మి ప్రారంభించారు. ఎన్నో రోజుల కల నెరవేరిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.రేషన్ షాప్ మంజూరు చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, సీఏ, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోహన్ బాబు పాత్రికేయులపై దాడి పట్ల ఖండన

నవతెలంగాణ -నంగునూరు



సినీ నటుడు మోహన్ బాబు పాత్రికేయ మిత్రుల పైన చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనెపల్లి శివప్రసాద్ గౌడ్ తెలిపారు. నంగునూరు మండల కాంగ్రెస్ తరుపున పూర్తి మద్దతును పాత్రికేయ మిత్రులకు ఇస్తున్నట్టు తెలియజేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించే మీడియాను దూశించడం మోహన్ బాబుకు తగదన్నారు. తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పెట శంకర్, కాంగ్రెస్ నాయకులు గౌరబోయిన సంపత్ కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చెలికాని యాదగిరి, పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-నంగునూరు

ఈ నెల 23 నుంచి 25 వరకు సిద్దిపేటలో జరిగే ఏబీవీపీ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను గురువారం నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పునర్నిర్మాణం కోసం, విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించే విధంగా ఏబీవీపీ ఎంతో కృషి చేస్తోందన్నారు. నిరసన కార్యక్రమాలు కాకుండా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ది లవ కుమార్ రెడ్డి, దోమల సూర్యం, తుపాకుల మధుకర్,అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే గురువారం ప్రారంభించారు. ఆరు గ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలు తెలపండి

నవతెలంగాణ-నంగునూరు



ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ బి.లక్ష్మప్ప తెలిపారు. గురువారం నంగునూరు ఎంపీడీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ లిస్ట్ సవరణ, నూతన ఓటర్లను పరిశీలించారు. పోలింగ్ స్టేషన్ ల ఏర్పాటుపై సమిక్షించారు. వివధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ఆకస్మిక తనిఖీ

-జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని గురువారం సాయంత్రం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వాన్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆఫీసులో రికార్డును పరిశీలించారు. గజ్వేల్ క్లస్టర్ పరిధిలోని వైద్యాధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సమయపాలన పాటించాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ ఎప్పటికప్పుడు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో శాఖ పలమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో కాడేద్దు మృత్యువాత

నవతెలంగాణ -రాయపోల్



గడ్డి మేతకు వెళ్లి ప్రమాదవశత్తు విద్యుత్ షాక్‌కు గురై కాడేద్దు మృత్యువాత చెందిన సంఘటన రాయపోల్ మండల కేంద్రంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికులు కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన ప్రతిరోజులాగానే తన ఎడ్లను వ్యవసాయ పొలం వద్దకు మేతకు తీసుకెళ్లాడు. ఎద్దు గడ్డిమేస్తూ పక్కన ఉన్న ట్రాన్స్పారంకు ప్రమాదవశాత్తు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృత్యువాత చెందింది. ఎద్దు మృతిని గమనించిన రైతు బోరున విలపించాడు. సుమారు రూ.70 వేల విలువ గల ఎద్దు మృత్యువాత పట్ల ఎంతో నష్టం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సంజీవరెడ్డి

నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని నందారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ కరివేద సంజీవరెడ్డిని మందారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా, బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధ్యక్ష పదవి కట్టబెట్టడం సంతోషకరంగా ఉందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నందారం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల జనరల్ సెక్రెటరీ మడక రవికుమార్, మండల కార్యదర్శి బసిరెడ్డి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లింగాల ఎల్లయ్య, గ్రామ బీజేపీ మాజీ అధ్యక్షుడు లింగాల యాదయ్య, తదితరులు, పాల్గొన్నారు.

మూఢ నమ్మకాలను నమ్మవద్దు

- **ఏఎస్ఐ నవీన్ కుమార్**

నవతెలంగాణ-చేర్యాల



ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే డాక్టర్లకు చూపించుకోవాలని, మూఢ నమ్మకాలను నమ్మదద్దని ఏఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీరన్నపేట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేనిపోని అనుమానాలతో మంత్రాలు, తంత్రాలు అంటూ కక్షలు కారుణ్యాలు పెంచుకొని కుటుంబాలను ఆర్థికంగా మానసికంగా కృంగదీసుకోవద్దన్నారు. ఇంటి పక్క వారు, పాలివారు, ఇతర కులస్తులు, మతస్తులపై అనుమానంతో పగలు పెంచుకొని ఒకరికొకరు కొట్టుకోవడం తిట్టుకోవడం ప్రాణాలు మీదికి తెచ్చుకోవడం మీ కుటుంబాలకు గ్రామానికి మంచిది కాదని తెలిపారు. ఏదైనా సమస్యలు ఉంటే కుల పెద్దలు, గ్రామ పెద్దలతో మాట్లాడుకోవాలని లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన అందరిని పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మూఢన మ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, ప్రకాష్, హరిప్రసాద్, బిక్షపతి, శైలజ నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

- **మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్**

నవతెలంగాణ- రాయపోల్



విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని క్రీడలు శరీర దృఢత్వానికి మానసికొల్లాసానికి దోహదపడతయని మండలం ప్రత్యేక అధికారి బాబు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీవో బాలయ్య, ఎంఈఓ సత్యనారాయణరెడ్డిలతో కలిసి సీఎం కప్ క్రీడలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది. సీఎం కప్ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని సాధించాలంటే మీకు ఇష్టమైన క్రీడల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మరో యుద్ధానికి సిద్ధం కావాలి

- **ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ మాదిగ**

నవతెలంగాణ-సిద్దిపేట



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ ఉప కులాలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ళ శివ మాదిగ అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం తక్షణమే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాల్సి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం మూలంగా మాదిగ, మాదిగ ఉప కులాలు విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తీవ్ర నష్టం జరిగిందని, దీనికి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు పెర్క పరశురామ్ మాదిగ మాట్లాడుతూ న్యాయబద్ధమైన వాటాను మాదిగ ఉపకులాలకు అందించడంలో దేశంలో కాంగ్రెస్ ముందు నుంచి నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ముంద్రాతి కృష్ణ మాదిగ, నాయకులు రాములు, ప్రసాద్, లక్ష్మణ్, భాస్కర్, శ్రీహరి, రమేష్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- **కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి**

నవతెలంగాణ-తొగుట



క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాంగ్రెస్ మండల అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. గురువారం ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువకులకు శరీరక, మానసిక, ఉల్లాసాన్ని కలిగిస్తయన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, యువకులు గ్రామస్థాయికే పరిమితం కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం క్రీడల్ని నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్, వ్యాయమ ఉపాధ్యాయులు మురళీధర్, భాస్కర్, కనక య్యలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

38వ వార్డ్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం

నవతెలంగాణ-సిద్దిపేట



38వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంబమైందని, అర్హులైన వారు సర్వేలో పాల్గొనాలని కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది బైరి ప్రవీణ్ కుమార్ కోరారు. గురువారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల సర్వే కార్యక్రమం ఇందిరమ్మ కమిటీల భాగస్వామ్యంతో 38వ వార్డులో ప్రారంభం అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్లకోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే ఇప్పుడు జరుగుతుందని, ఈ సర్వే ఈ నెల చివరివరకూ జరుగుతుందని అన్నారు. ఈ సర్వేలో ఎవరి పేర్లు లేకున్నా ఆందోళన చెందవద్దని, తదుపరి విడతలో అర్హులైన దరఖాస్తుదారులందరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని అన్నారు. వార్డు ప్రజలందరూ ప్రభుత్వ ఉద్యోగులకు సహకరించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండబోయిన రాజు, భూమిరాజు, బైరి బాలమణి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- **మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రడ్డి**

నవతెలంగాణ-రాయపోల్



ప్రభుత్వ పాఠశాలలో, కేజీబీవీ హాస్టలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెనూ ప్రకారం అందించాలని నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కేజీబీవీ హాస్టల్ లో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్ణయించింది. కాబట్టి నిర్వాహకులు భోజనం నాణ్యత లేకుండా విద్యార్థులకు అందించవద్దన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆహార భద్రత కమిటీలు ఏర్పాటు చేసుకొని భోజనం పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. వంటగది చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ప్రజా నాయకుడు సర్దార్

నవతెలంగాణ-గజ్వేల్

రాజకీయాల్లో ప్రజా నాయకుడిగా సర్దార్ పని చేసే నాయకుడు ఉండాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఒంటేరు నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ జన్మదిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ రాజకీయాల్లో సర్దార్ వంటి నాయకులు అరుదుగా ఉంటారన్నారు. తన ఊహ తెలిసిన నుంచి కాంగ్రెస్ కుటుంబం గా ముద్రపడి పార్టీ కార్యకర్తగా పనిచేసి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ స్థాయికి సర్దారును తీసుకొచ్చింది. సర్దార్ కు రాజకీయాల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఎన్ని కష్టాలు నష్టాలు ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులు ఉన్న కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లలేదన్నారు. అందుకే ఇప్పుడు నియోజకవర్గ స్థాయిలో గుర్తింపు పొందేలా మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మజీద్ కమిటీ చైర్మెన్ మతి, నాయకులు వెంకట నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, అజార్, రమేష్, అజ్గర్, సురేష్, రాజిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.

తలరాత మారాలంటే చేతిరాత మార్చుకోండి

- **ప్రముఖ చేతి వ్రాత నిపుణుడు ఎజాస్ అహ్మద్**

నవతెలంగాణ -దుబ్బాక



తలరాత మారాలంటే తన చేతి వ్రాతను మార్చుకోవాలని, తద్వారా విద్యార్థులకు బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని ప్రముఖ చేతి వ్రాత నిపుణుడు ఎజాస్ అహ్మద్ చెప్పారు. మనసుపెట్టి సాధన చేస్తే ఏ భాషలోనైనా అందమైన చేతిరాత సాధ్యమవుతుందన్నారు. గురువారం అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కూరాకుల శ్రీనివాస్ తన కుమార్తె జన్మదిన సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 82 మంది విద్యార్థులకు "అందమైన చేతి వ్రాత అందరికీ సాధ్యమే" అన్న పుస్తకాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్‌తో కలిసి బహూకరించారు. అనంతరం ఎజాస్ అహ్మద్ మాట్లాడుతూ తాను సుమారు 2,600 పాఠశాలల్లో ఈ చేతిరాత శిక్షణ శిబిరాలను నిర్వహించడం జరిగిందని, దీంతో ఎంతోమంది విద్యార్థులు తమ చేతిరాతను అందంగా తీర్చిదిద్దుకున్నారని, ఇందుకు తనకు జాతీయస్థాయిలో అవార్డు దక్కడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎమ్.శ్రీనివాస్, రాజేశం నర్మద,అమృత్, ఇస్మాయిల్,కే.శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరి కొయ్యలను కాల్చివేయడంతో భూసారంకు నష్టం

- **మండల వ్యవసాయ అధికారి నరేష్**

నవతెలంగాణ-రాయపోల్



వరి పంట పూర్తికాగానే రైతులు వరి కొయ్యలను కాల్చివేస్తున్నారని దాని ద్వారా భూసారవంతం దెబ్బతింటుందని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. గురువారం మండలంలోని తిమ్మక్ పల్లి గ్రామంలో పద్మా రెడ్డి వరి పొలంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట పూర్తి కాగానే వరి కొయ్యాలను తగల బెట్టడం వలన కలిగే నష్టాల గురించి వివరించిన తర్వాత మిగిత వరి పొలము కొయ్యకాల్లను తగల బెట్టనని రైతు పద్మా రెడ్డి చెప్పటం జరిగింది.ఆయన మాట్లాడుతూ వరి కొయ్యాలు తగల బెట్టడం వలన భూమిలోని కోటాను కోట్ల లాభం చేసే సూక్ష్మజీవులు చనిపోయి భూసారం తగ్గిపోవటం జరుగుతుంది. వరి కొయ్యలను భూమిలో రోటవేటర్ తో కలిపిదున్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎకరానికి ఒక బ్యాగ్ వెయ్యడం ద్వారా వరి కొయ్యలు త్వరగా కుళ్లిపోయి భూమిలో కలుస్తాయని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు

- **ఎస్సై రవికాంతారావు**

నవతెలంగాణ-తొగుట

రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహిస్తున్నామని ఎస్సై రవికాం తారావు తెలిపారు. గురువారం విలేకరులతో ఎస్ఐ మాట్లాడుతూ గత కొన్ని రోజుల క్రితం తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీలలో 6 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా నిర్ధారణ అయిందన్నారు. వారిని సిద్దిపేట ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రావణి యాదవ్ ముందు హాజరు పరిచామన్నారు. విచారణ చేసి 6 మందికి రూ.6,500 జరిమాన, ముగ్గురు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

- **కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్**

నవతెలంగాణ-సిద్దిపేట



పేద ప్రజల సొంత ఇంటి కల నిజం చేయాలన్న సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చారని 37 వ వార్డు కౌన్సిలర్ సాకి బాల లక్ష్మీ ఆనంద్ అన్నారు. గురువారం వార్డులో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌తో కలిసి లబ్దిదారుల వివరాలను యాప్‌లో పొందుపరచడాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంచార్జీ మంత్రి కొండ సురేఖ చొరవతో త్వరితగతిన లబ్దిదారుల ఎంపిక చేయాలన్న ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కార్యక్రమం స్థానిక 37 వార్డ్ లో కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

నవతెలంగాణ-గజ్వేల్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైనందుకు గజ్వేల్ నేతలు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. బీసీలకు న్యాయం చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన ఆర్, కృష్ణయ్యను సన్మానించిన వారిలో సిద్దిపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఉమేష్ యాదవ్, బీరకాయ యాదగిరి ఉన్నారు.

సిద్దిపేట జిల్లాకు పూర్తిస్థాయి ఈడీని నియమించాలి

- **ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ ప్రీతంను కోరిన కాంగ్రెస్ నాయకులు**

నవతెలంగాణ- దౌల్తాబాద్



సిద్దిపేట జిల్లాకు ఇన్చార్జి ఈడీ కొనసాగుతున్నారని వెంటనే పూర్తిస్థాయి ఈడీని నియమించాలని దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి అన్నారు. గురువారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్ నగరిగారి ప్రీతంను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పోరేషన్ సబ్సిడీ రుణాలు త్వరితగతిన అందించేవిధంగా చొరవ చూపాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రీతం లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ తాజా మాజీ సర్పంచ్ కాశబోయిన భాస్కర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సిందం శశికాంత్, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-నంగునూరు



సీఎం కప్ మండల స్థాయి క్రీడా విజేతలకు గురువారం బహుమతులు అందచేశారు. మండల కేంద్రంలో సీఎం కప్- 2024 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆట పోటీలను నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివప్రసాద్, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా క్రీడా ప్రేమికుడు, క్రీడాకారుడని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు క్రీడలను ప్రోత్సహించే అనేక చర్యలు చేపట్టారని చెప్పారు.ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులకు అభినందనలు చెప్పారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మప్ప, తహసీల్దార్ జి.సరిత, ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, కళాశాల ఇంచార్జ్ జ్యోతి కళాశాల బృందం, తదితరులు పాల్గొన్నారు.

డాగ్ స్క్వాడ్‌తో పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-వర్గల్

మండలంలోని తునికిఖల్సా గ్రామ శివారులో ఉన్నటువంటి సీతారామ స్పిన్నింగ్ మిల్ వద్ద పోలీసులు డాగ్ స్క్వాడ్‌తో పరిసర ప్రాంతాన్ని, అక్కడ ఉన్నటువంటి దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలు ఎవరైనా ఎక్కడైనా వాడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థలకు యూవత దూరంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

